ఎలిగేడు : శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

రోడ్డు పనులు త్వరగా పూర్తిచేయాలి

- ఎమ్మెల్యే విజయరమణారావు

ఎలిగేడు, జనవరి 31: ఎలిగేడులో రోడ్డు వెడల్పు పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు తెలిపారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి సుల్తాన్‌పూర్ రోడ్డు వరకు చేపట్టిన రోడ్డు పనులు నిధులు లేక మధ్యలోనే నిలిచాయి. ఉపాధిహామీ పథకం కింద రూ. 25 లక్షలు మంజూరు కావడంతో ఎమ్మెల్యే శిలాఫలకాన్ని బుధవారం ఆవిష్కరించారు. నెలలోగా రోడ్డు పనులను పూర్తి చేయాలని సూచించారు. హైస్కూల్ నుంచి జమ్మినుయ్యి వరకు డబుల్ రోడ్డు వేయిస్తామని హామీ ఇచ్చారు. ఎలిగేడు ఉన్నత పాఠశాలలో నిలిచిన భవన నిర్మాణాలను త్వరలో చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం తాపీమేస్త్రీ సంఘం అధ్యక్షుడు ఏసుదాసు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను సన్మానించారు. సర్పంచ్, ఉపసర్పంచ్ బూర్ల సింధూజ, కోరుకంటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వరరెడ్డి, తహసీల్దార్ జే స్వర్ణ, ఆర్ఐ శైలజ, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

జీపీ భవనం ప్రారంభం

పెద్దపల్లి రూరల్, జనవరి 31: మండలంలోని బ్రాహ్మణపల్లిలో గ్రామపంచాయతీ భవనం, మూలసాలలో మహిళా సంఘం భవనాన్ని ఎమ్మెల్యే విజయరమణారావు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గాండ్ల మల్లేశం, ఎనగందుల శంకరయ్య, ఎంపీడీవో ఎం రాజు, ఎంపీవో సుదర్శన్, కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

మహిళ భవనం ప్రారంభం

సుల్తానాబాద్‌రూరల్, జనవరి 31:మండలంలోని నారాయణరావుపల్లిలో నిర్మించిన మహిళా సంఘ భవానాన్ని ఎమ్మెల్యే విజయరమణరావు బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ పొన్నమనేని బాలా జీరావు, సర్పంచ్‌లు మొలుగూరి వెంకటలక్ష్మి-అంజయ్యగౌడ్, బండా రి రమేశ్, నాయకులు ఉన్నారు.

సర్పంచులకు 'ఆత్మీయ' వీడ్కోలు



జూలపల్లిలో సర్పంచులను సన్మానించిన ఎంపీపీ రమాదేవి, అధికారులు

జూలపల్లి, జనవరి 31 : ఐదేండ్లు పదవీకాలం పూర్తి చేసుకున్న సర్పంచ్‌లు, పంచాయతీ పాలకవర్గాలకు మండల ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు పలికారు. మండల కేంద్రంలో ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి అధ్యక్షతన బుధవారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. సర్పంచ్‌లను అధికారులు సన్మానించి వీడ్కోలు పలికారు. ఇక్కడ సర్పంచులు దారబోయిన నరసింహం, మేచినేని సంతోష్‌రావు, ఈర్ల మల్లేశం, బంటు ఎల్లయ్య, మాంకాలి తిరుపతి, కుంటూరి రాజయ్య, కొత్త శకుంతల, తొంటి పద్మ, సొల్లు పద్మ, రేశవేని రాధ, కంకణాల భారతి, ఎంపీటీసీలు తమ్మడవేని మల్లేశం, కత్తెర్ల శ్రీనివాస్, సింగిల్ విండో మాజీ చైర్మన్ నల్ల మనోహర్ రెడ్డి, మండల ప్రత్యేకాధికారి రంగారెడ్డి, తహసీల్దార్ బషీరొద్దీన్, ఎంపీడీవో వేణుగోపాల్‌రావు, ఎంపీవో కిరణ్, ఏపీవో సదానందం, కార్యదర్శులు పాల్గొన్నారు.

పుట్నూర్ జీపీ పాలకవర్గానికి సన్మానం

పాలకుర్తి, జనవరి 31: పుట్నూర్ సర్పంచ్ రావుల శారదసాగర్, ఉపసర్పంచ్ గొల్లపల్లి విష్ణుగౌడ్, వార్డుసభ్యులను పంచాయతీ కార్యాలయంలో బుధవారం సన్మానించారు.

కేసీఆర్‌తోనే అబ్బిడిపల్లె పంచాయతీ ఏర్పాటు

ఓదెల, జనవరి 31: తెలంగాణ తొలి సీఎం కేసీఆర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కృషితోనే అబ్బిడిపల్లె పంచాయతీగా ఏర్పడిందని ఎంపీపీ కునారపు రేణుకాదేవి తెలిపారు. పంచాయతీ పాలకవర్గం పదవీకాలం ముగుస్తుండడంతో జీపీలో బుధవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్థాయి సిబ్బందిని సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఒజ్జె కోమలత- శ్రీనివాస్, ఎంపీడీఓ సత్తయ్య, ఎంపీఓ అబ్దుల్ వాజిద్, ఉప సర్పంచ్ నర్సింహా రెడ్డి, కార్యదర్శి యాసిన్, సీసీ విజయ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

వీడ్కోలు

సుల్తానాబాద్ రూరల్, జనవరి 31: పంచాయతీ పాలకవర్గం పదవీకాలం బుధవారం ముగియడంతో గర్రెపల్లి జీపీలో బుధవారం ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఎంపీటీసీ పులి అనూష, అధికారులు సర్పంచ్ వీరగోని సుజాత-రమేశ్‌గౌడ్‌తో పాటు ఉప సర్పంచ్, వార్డు, కో-ఆప్షన్ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో కార్యదర్శి ప్రశాంత్, సింగిల్ విండో వైస్ చైర్మన్ దీకొండ శ్రీనివాస్, కారోబార్ వెంకన్న, బిల్ కలెక్టర్ సందీప్, నాయకులు వడ్కాపూర్ ఆంజనేయులు, రజినీ, జానీ, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, 2 కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. నీరుకుళ్ల సర్పంచ్ కోటగిరి విజేందర్‌గౌడ్, ఉప సర్పంచ్‌ను సన్మానించారు.

సర్పంచ్‌కు సన్మానం

మంథని రూరల్, జనవరి 31: మండలంలోని నగరంపల్లి సర్పంచ్ అలుగువెల్లి స్వరూప వీరారెడ్డిని గ్రామస్తులు బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పెగడ శ్రీనివాస్, ఉప సర్పంచ్ పద్మ, వార్డు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

జనగామ గ్రామంలో అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

కోల్‌సిటీ, జనవరి 31: రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో 9వ డివిజన్ పరిధి జనగామలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ బుధవారం శంకుస్థాపన చేశారు. పట్టణ ప్రగతి ద్వారా జనగామ ప్రధాన రోడ్డు పనులను ప్రారంభించారు. మున్నూరు కాపు సంఘం కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఎల్లమ్మ దేవాలయం చుట్టూ ప్రహరీ నిర్మాణం, రాణా ప్రతాప్ నగర్ వినాయక మండప నిర్మాణాలను ప్రారంభించారు. కార్యక్రమాల్లో కమిషనర్ నాగేశ్వర్ రావు, కార్పొరేటర్లు ధాతు శ్రీనివాస్, జనగామ కవిత, మహంకాళి స్వామి, వేగోళపు రమాదేవి శ్రీనివాస్, ముస్తఫా, నాయకులు పాల్గొన్నారు

జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

గోదావరిఖని/ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 31: గోదావరిఖని తీరంలో నిర్వహించనున్న సమ్మక్క -సారలమ్మ జాతర ఏర్పాట్లను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ బుధవారం పరిశీలించారు. చెత్తా చెదారంతో ఉన్న ఈ ప్రాంతాన్ని పూర్తిగా శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. లక్షల మంది భక్తులు రానున్న ఈ జాతరలో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్, సింగరేణి ఆర్జీ-1 జీఎం, సీఅండ్ఎండీని కోరారు. అంతకుముందు జాతర స్థలంలో ఎమ్మెల్యే బ్లేడ్ ట్రాక్టర్ నడిపి మట్టి కుప్పలను లెవెల్ చేశారు.

సెల్ఫీ వీడియో తీసుకొంటూ ఆత్మహత్యాయత్నం

- పెద్దమనుషుల వేధింపులు భరించలేకనేనని..
- జాఫర్‌ఖాన్‌పేటలో కలకలం

కాల్వశ్రీరాంపూర్, జనవరి31: భూ పంచాయితీ విషయంలో పెద్ద మనుషులు వేధిస్తున్నారని సెల్ఫీ వీడియో తీసుకుంటూ ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. కాల్వశ్రీరాంపూర్ మండలం జాఫర్‌ఖాన్‌పేటలో బుధవారం జరిగిన ఘటనతో స్థానికంగా కలకలంరేగింది. బాధితుడి సెల్ఫీ వీడియోలోని వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బొజ్జం శివ నన్ను కొందరు పెద్దమనుషుల వేధింపులు భరించలేకనే పురుగుల మందు తాగుతున్నట్లు సెల్ఫీ వీడియో విడుదల చేశాడు. ఈ వీడియో వాట్సప్ గ్రూప్‌ల్లో వైరల్ గా మారింది. ఐదేండ్ల క్రితం పోలీస్‌స్టేషన్‌లో జరిగిన భూమి పంచాయితీ విషయంలో అదే గ్రామానికి చెందిన కొందరు పెద్దమనుషులు పెండింగ్ లో పెట్టి డబ్బుల కోసం వేధింపులకు గురి చేశారంటూ ఆరోపించాడు. అందుకే చనిపోతున్నట్లు పురుగుల మందు తాగాడు. వెంటనే అప్రమత్తమైన కుటుంబ సభ్యులు శివను చికిత్స కోసం పెద్దపల్లి దవాఖానకు, అక్కడి నుంచి మెరుగైన చికిత్సకు కరీంనగర్‌కు తరలించారు.

సంస్థ పురోభివృద్ధిపై ఆర్జీ-1 జీఎం సమీక్ష

గోదావరిఖని, జనవరి 31: సింగరేణి ఆర్జీ-1లో సంస్థ పురోభివృద్ధికి సాధించాల్సిన అంశాలపై జీఎం చింతల శ్రీనివాస్ సమీక్షించారు. ఈ మేరకు అన్ని విభాగాల అధికారులు, యూనియన్ ప్రతినిధులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. ఐఈడీ డీజీఎం ఆంజనేయులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గనులు, వాటి పనితీరును వివరించారు. ఆర్జీ-1కు నిర్దేశించిన ఉత్పత్తి పెంపునకు తీసుకోవాల్సిన ప్రణాళికలను వివరించారు. కార్యకమంలో ఏఐటీయూసీ సెక్రెటరీ రంగు శ్రీనివాస్, ఫిట్ సెక్రటరీలు, అధికారులు రామ్మూర్తి, లక్ష్మీనారాయణ, చిలుక శ్రీనివాస్, చంద్రశేఖర్, కిరణ్రాజ్‌కుమార్, ధనలక్ష్మి, రాజం శ్రీధర్, శ్రీనివాస్, నెహ్రూ, రమేశ్ కుమార్, అనిల్ గబాలె, తిరుపతి, దాసరి శ్రీనివాస్, వీరారెడ్డి తదితరులు ఉన్నారు.

నిధుల మంజూరు పత్రం అందజేత

జూలపల్లి, జనవరి 31 : తేలుకుంటలో గౌడ సంఘం నాయకులకు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ రూ. 4 లక్షల నిధుల మంజూరు పత్రం అందజేశారు. ఎల్లమ్మ ఆలయం మిగులు పనులకు పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్ నేతకాని నిధులు మంజూరు చేయించారని వెల్లడించారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా గౌడ సంఘం నాయకులు రఘువీర్‌సింగ్‌ను సన్మానించారు. ఇక్కడ నాయకులు సొల్లు శ్యామ్, చిగురు రవీందర్‌రెడ్డి, బత్తిని శ్రీనివాస్, అడ్డగుంట ధర్మరాజు, పంజాల లచ్చయ్య, మడ్డి అంజ య్య, కోడూరి నారాయణ, అడ్డగుంట నర్సయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికైన గంటలోనే జంప్

- బీఎస్పీ నుంచి కాంగ్రెస్‌లోకి అప్పన్నపేట సింగిల్‌విండో చైర్మన్
- ఎమ్మెల్యే విజయరమణారావు సమక్షంలో చేరిక
- అవాక్కయిన డైరెక్టర్లు
- ₹15లక్షలు 'చేతు'లు మారినట్లు ఆరోపణలు



బ్రాహ్మణపల్లిలో ఎమ్మెల్యే విజయరమణారావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన సింగిల్ విండో చైర్మన్ సంపత్

పెద్దపల్లి రూరల్, జనవరి 30: అతడు సింగిల్ విండో డైరెక్టర్, వైస్ చైర్మన్‌గా ఎన్నికైంది బీఆర్ఎస్ నుంచి. గత అసెంబ్లీ ఎన్నికల ముందర బీఎస్పీలో చేరాడు. కానీ, చైర్మన్ గిరి కోసం మళ్లీ అవకాశవాద రాజకీయానికి తెరలేపాడు. తనను ఎన్నుకుంటే న్యాయం చేస్తానని డైరెక్టర్లను నమ్మించాడు. ఎన్నికైన గంటలోనే కాంగ్రెస్‌లోకి జంప్ అయ్యాడు. ఎమ్మెల్యే విజయరమణారావు సమక్షంలో మూడు రంగుల కండువా కప్పుకొని తన అసలు రంగు బయటపెట్టాడు. రంగులు మార్చే ఊసరవెళ్లే సిగ్గుపడేలా అవకాశవాదానికి పరాకాష్టగా నిలిచిన ఘటన పెద్దపల్లి మండలం అప్పన్నపేట విండో చైర్మన్ ఎన్నిక సందర్భంగా చోటు చేసుకున్నది. ఈ వ్యవహారంలో పెద్ద మొత్తంలో నగదు 'చేతు'లు మారినట్లు ఆరోపణలు గుప్పుమంటుండగా ఓటేసిన డైరెక్టర్లు అవాక్కయ్యారు. అప్పన్నపేట సింగిల్ విండో చైర్మన్ దాసరి చంద్రారెడ్డిపై 13 మంది డైరెక్టర్లకు గాను 11 మంది అవిశ్వాసం పెడుతూ డీసీవోకు జనవరి 8న నోటీసు ఇచ్చారు. 11మంది అవిశ్వాసానికి అనుకూలంగా ఓటేయడంతో తీర్మానం నెగ్గింది. దీంతో చంద్రారెడ్డి పదవిని కోల్పోయారు. చైర్మన్ ఎన్నిక కోసం మంగళవారం ఉదయం సమావేశం ఏర్పాటు చేశారు. దీనికి ముందు డబ్బుల విషయంలో గొడవ జరగడంతో సమావేశాన్ని బుధవారానికి వాయిదా వేశారు. ఉదయం తొమ్మిది గంటలకు డీసీవో శ్రీమాల నేతృత్వంలో సమావేశం ఏర్పాటు చేశారు. పెద్దపల్లి సీఐ కృష్ణ పర్యవేక్షణలో బసంత్‌నగర్ ఎస్ఐ సులువ వెంకటేశ్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. నిర్ణీత సమయానికి వైస్ చైర్మన్ సంపత్, డైరెక్టర్లు లోకిన శారద, తాడిచెట్టి సదయ్య, కొత్త వెంకటమ్మ, గండు వెంకటేశం, మాదాసు పుష్పలత, ఎల్లంకి స్వామి, సోమ చంద్రయ్య, చింతపండు మల్లయ్య, మొల్మూరి గోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీవో శ్రీమాల చైర్మన్ స్థానానికి నామినేషన్ వేయాలని ప్రకటించడంతో సంపత్ నామినేషన్ దాఖలు చేశా రు. అయితే ఒకే నామినేషన్ రావడంతో సంపత్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు డీసీవో ప్రటించారు.

ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లోకి..

చింతపండు సంపత్ చైర్మన్‌గా ఎన్నికైన గంటలోనే కాంగ్రెస్ గూటికి చేరాడు. బ్రాహ్మణపల్లిలో పర్యటిస్తున్న పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నాడు. అయితే సింగిల్ విండో చైర్మన్ కోసం సంపత్ రూ. 15 లక్షలు ఖర్చుచేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందుకు మంగళవారం జరిగిన పరిణామాలే ఊతమిస్తున్నాయి.

అథ్లెటిక్స్ పోటీలకు స్మార్ట్ కిడ్స్ పాఠశాల విద్యార్థుల ఎంపిక

విద్యార్థులను అభినందిస్తున్న ఎస్ఐ సత్యనారాయణ

ధర్మారం,జనవరి31: మండల కేంద్రంలోని స్మార్ట్ కిడ్స్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో పలువురు విద్యార్థుల ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. బుధవారం పాఠశాల ఆవరణలో ఎస్ఐ టీ సత్యనారాయణ అభినందించారు.

ఉత్తమ అధికారికి సన్మానం

గోదావరిఖని, జనవరి 31: ఇటీవల ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న జీడీకే ఓసీపీ-5 గని మేనేజర్ గబాలె, ఆఫీసర్స్ అసోసియేషన్ ఆర్జీ-1 ఉపాధ్యక్షులుగా ఎన్నికైన పోనుగంటి శ్రీనివాస్, పెరుమాల్ల శ్రీనివాస్, ఏఐటీయూసీ, కాంగ్రెస్ అసంఘటిత, సంఘటిత కార్మిక విభాగం కన్వీనర్ పెంచాల తిరుపతి, జనగామ శ్రీనివాస్ గౌడ్ సన్మానించారు. ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో ఫిట్ సెక్రెటరీ గుర్రం ప్రభుదాస్, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ చందతిరుపతి, బేస్ వర్క్‌షాపు అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ ఎడవెల్లి రాజిరెడ్డి, ఆర్జీ-1 ఉపాధ్యక్షులు మాదన మహేశ్, ప్రధాన కార్యదర్శి బోగ సతీశ్, గండి ప్రసాద్, ఏలేశ్వరం సత్యనారాయణ, రావిశెట్టి శ్రీనివాస్, సుధాకర్, చీకటి అంజయ్య, నర్సయ్య, పర్స రాములు, నర్మద తదితరులున్నారు. జీడీకే ఓసీపీ-5లో ఉద్యోగ విరమణ పొందిన మ హేందర్ రెడ్డిని గని ఆవరణలో సన్మానించారు. ఆర్జీ-1లో ఉద్యోగ విరమణ పొందుతున్న జీఎం సేఫ్టీ సదనాల సాంబయ్య, ఏజీఎం సివిల్ క్వాలిటీ ప్రసాద్ రావు, వేముల మల్లీశ్వరిని ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ కార్యాలయంలో వారిని సత్కరించి జ్ఞాపికలు అందజేశా రు. కార్యక్రమంలో జీఎం క్వాలిటీ కేవీ రావు, ఏజీ ఎం పర్సనల్ లక్ష్మీనారాయణ, పీవో సారంగపాణి, ఏఐటీయూసీ నాయకుడు రాజు, సీఎంఓఏఐ ట్రెజరర్ క్రాంతి కుమార్ తదితరులున్నారు.

మల్టీ డిపార్ట్‌మెంటల్ నిర్వహణపై సమీక్ష

రామగిరి జనవరి 31 : ఈనెల 5 నుంచి వివిధ గనుల్లో వివిధ విభాగాల్లో నిర్వహించనున్న మల్టీ డిపార్ట్‌మెంట్ సమావేశాల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో ఏపీఏ జీఎం కే వెంకటేశ్వర్లు బుధవారం సమీక్ష నిర్వహించారు. సమావేశంలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడంతో పాటు నాణ్యతా ప్రమాణాలు పాటించడం సంక్షేమం, సంస్థ అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా ఏ విధంగా పనిచేయాలన్న విషయాలపై వివిధ గనుల లో విభాగాల్లో ఉద్యోగులకు అవగాహన కల్పించేలా మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గురువారం జీఎం కార్యాలయంలో ఆర్జీ -3 ఏపీఏ ఏరియా యూనియన్ ప్రతినిధులు, ఉత్తమ ఉద్యోగులతో సమావేశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ సీతారాము, ఎస్‌వోటు జీఎం డీ బైద్య, ఫైనాన్స్ ఏజీఎం పీ శ్రీనివాసులు, ప్రాజెక్ట్ అధికారి కే నాగేశ్వరరావు, సివిల్ డీజీఎం పద్మరాజు, పర్సనల్ మేనేజర్ ఎం రవీందర్ రెడ్డి ఉన్నారు.

సీసీ కెమెరాల ప్రారంభం

సుల్తానాబాద్, జనవరి 31 :పట్టణంలోని 5 వార్డు కౌన్సిలర్ పారుపెల్లి జ్ఞానేశ్వరిగుణపతి ఆధ్వర్యంలో రూ.1.30 లక్షలతో ఏర్పాటు చేసిన 10 సీ సీ కెమెరాలను సీఐ జగదీశ్ బుధవారం ప్రారంభించారు. పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మాజీ జడ్పీటీసీ అయిల రమేశ్, ఎస్సై విజేందర్, స్పోర్ట్స్‌క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, కందుకూరి ప్రకాశ్‌రావు, అల్లెంకి సత్యనారాయణ, కుమార్ కిషోర్, అంతటి సంతోష్‌కుమార్, ఎండి అమీనొద్దీన్, మియ్యాపురం శ్రీనివాస్, సంపత్ ఉన్నారు.

రేపు బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి సమావేశం

మంథని, జనవరి 31: స్థానిక గోదావరి రోడ్డు వెంట ఉన్న ఎస్ఎల్‌బీ గార్డెన్స్‌లో బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎగోలపు శంకర్‌గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధూకర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

కొలనూర్ సమ్మక్క జాతర కమిటీ నియామకం

శ్యాంరెడ్డి

ఓదెల, జనవరి 31: మండలంలోని కొలనూర్ సమ్మక్క-సారలమ్మ జాతర కమిటీని ఎమ్మెల్యే విజయరమణారావు బుధవారం ఒక ప్రకటించారు. చైర్మన్‌గా దేవిడి శ్యాంరెడ్డి, వైస్‌చైర్మన్‌గా కొల్లూరి చందు, సభ్యులుగా కొలిపాక వెంకటి, బైరి సంతోష్‌గౌడ్, మద్దెల సాయి శృతి-రామ కృ ష్ణ, దొడ్డె నరేశ్, సామ రాజు, తుమ్మల సద య్య (హరిపురం) నియమితులయ్యారు. ఈ సందర్భంగా శ్యాంరెడ్డి మాట్లాడుతూ త నపై నమ్మకం ఉంచి చైర్మన్‌గా నియమించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్సవ కమిటీ బాధ్యులను కాంగ్రెస్ నాయకులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వీడ్కోలు

కమాన్‌పూర్, జనవరి 31: కమాన్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండియర్ విద్యార్థులకు బుధవారం వీడ్కోలు పలికారు. ఎంపీపీ రాచకొండ లక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు మంచిగా చదువుకొని కళాశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సునంద, సర్పంచ్ ఆకుల ఓదెలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్‌వోటు జీఎంకు సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 31 : ఉద్యోగ విరమణ పొందనున్న రామగుండం-2 ఏరియా ఎస్‌వోటుజీఎం అబ్దుల్ సలీంను బుధవారం జీఎం కార్యాలయ ఆవరణలో ఆర్జీ-2 జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ, ఇతర అధికారులు సన్మానించి, జ్ఞాపిక అందజేశారు.

పారదర్శకంగా కౌన్సిలింగ్

సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియాలో బుధవారం క్వార్టర్ల కౌన్సిలింగ్ పారదర్శకంగా నిర్వహించినట్లు ఏరియా రక్షణాధికారి బీ రవీందర్ తెలిపారు. ఆర్జీ-2 ఏరియా, జీడీకే -11 ఇంక్లయిన్, ఓసీపీ-1లో పని చేస్తూ క్వార్టర్ లేని, క్వార్టర్ మార్పిడి కోసం కౌన్సిలింగ్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. 422 క్వార్టర్లకు గాను 250 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. 91 మంది హాజరై 74మంది ఉద్యోగులు క్వార్టర్లు తీసుకున్నారు.

జీఎంను కలిసిన అధికారుల సంఘం

సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా జీఎం ఎల్‌వీ సూర్యనారాయణను అధికారుల సంఘం నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన అధికారుల సంఘం ఎన్నికల్లో ఆర్జీ-2 ఏరియా అధ్యక్షుడిగా సుంకర మధుసూదన్, ఉపాధ్యక్షులుగా పాల రమేశ్, ఎం.జనార్దన్, కార్యదర్శిగా ఎర్రం వెంకటరాంరెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా దుబ్బాసి రామకృష్ణ, జంగిలి సుగుణాకర్, కోశాధికారిగా నితిన్ కుమార్, సంజీవ్ కుమార్, బ్రాంచి ప్రధాన కార్యదర్శిగా పెద్ది నర్సింహులు ఎన్నికయ్యారు. దీంతో అధికారుల బృందం జీఎంని మర్యాదపూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

సింగరేణి సంస్థ ఆర్జీ-3 పరిధిలోని ఎస్ ఎంఎస్ ప్లాంటు విస్తరణకు ఏరియా జీఎం ఎన్ సుధాకర్‌రావు బుధవారం భూమి పూజ చేశారు. రామగుండం రీజియన్ ఓబీ ఉత్పత్తి వెలికితీతలో డివిజన్‌లోని ఎస్ఎంఎస్ ప్లాంటు నుండి ప్రతియేడు 30వేల టన్నుల పేలుడు పదార్థాన్ని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఉత్పత్తిని మరింత పెంచడానికి 1.80 కోట్ల వ్యయంతో ఎస్ఎంఎస్ ప్లాంటులో 60వేల టన్నుల పేలుడు పదార్థాలు ఉత్పత్తి లక్ష్యంగా భవనాలను విస్తరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఓసీపీ-3 పీఓ మధుసూధన్, ఇంజినీర్ నర్సింహారావు, రక్షణాధికారి రవీందర్, డీజీఎం(సీ) ధనుంజయ్, ఐఈడీ మురళీకృష్ణ, ఓసీపీ-3 మేనేజర్ డీ రమేశ్, డీజీఎం(ప) రాజేంద్ర ప్రసాద్, సర్వే అధికారి భూక్యా దేశాయి, డీ వైపీఎం వేణుగోపాల్, సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ఓసీపీ-1 పీవో రమేశ్, సివిల్ డీజీఎం పద్మరాజు, మేనేజర్ శరవణన్, సివిల్ డీవైఎస్ఈ రామకృష్ణ పాల్గొన్నారు.

పెద్దపల్లి బల్దియా సర్వ సభ్య సమావేశం

పెద్దపల్లి, జనవరి31: పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయంలో బుధవారం సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఏజెండాలోని 27 అంశాలపై కౌన్సిల్ చర్చించి ఏకగ్రీవ ఆమోదం తెలిపిందని చైర్ పర్సన్ తెలిపారు. వైస్ చైర్ పర్సన్ నాజ్మీన్‌సుల్తానా మొబిన్, కమిషనర్ ఆకుల వెంకటేష్, మేనేజర్ శివప్రసాద్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

పెద్దపల్లి రూరల్, జనవరి 31: విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డీఈవో మాధవి అన్నారు. నిట్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డబ్ల్యూడీ డబ్ల్యూఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 500 లీటర్ల వాటర్ ప్లాంట్‌ను డీఈవో అధికారులు, సిబ్బందితో కలిసి ప్రారంభించారు. దూర ప్రాంతాలనుంచి పాఠశాలకు వచ్చే 23 మంది కోసం జమున -ప్రవీణ్ దంపతులు వితరణ చేసిన సైకిళ్లను విద్యార్థులకు అందజేశారు. ఎంఈవో సురేందర్ కుమార్, హెచ్ఎం. లక్ష్మయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జ్ఞాన సరస్వతి విగ్రహ ప్రతిష్టాపన

రామగిరి, జనవరి 31: నాగెపల్లి ఉన్నత పాఠశాలలో సర్పంచ్ కొండవేన ఓదెలు ఆధ్వర్యంలో అర్చకులు సముద్రాల శ్రీనివాస చార్యులు జ్ఞాన సరస్వతి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఎంపీడీవో రమేశ్, ఎంపీవో భాస్కర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్యనారాయణ, ఉపసర్పంచ్ చిట్టంపల్లి అనిల్, ఆలయ కమిటీ చైర్మన్ వేగోళపు శ్రీనివాస్, కా ర్యదర్శి స